శివాలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ, మూలగుంటపాడు పంచాయతీ పరిధిలో అమృత డిగ్రీ కళాశాల పక్కన నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నిర్మాణం కోరకు కీ.శే లింగారెడ్డి రమణారెడ్డి జ్ఞాపకార్థము అయన ధర్మపత్ని లింగారెడ్డి జయప్రద 2,00,116 రూపాయల విరాళము శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం ట్రస్టు, మూలగుంటపాడు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జయప్రదకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉల్చి కమలాదేవికోశాధికారి జెట్టి సూర్య చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు అటవీ శాఖ కార్యాలయం ముందు దిగువమెట్ట తాండ ఎస్టీ కాలనీవాసులు బుధవారం నిరసనకు దిగారు. రాష్ట్ర ఎస్టీ సమైక్య నాయకులు అటవీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అడవి తల్లిపై ఆధారపడి జీవిస్తున్న ఎస్టీలను గిరిజనులను ఇబ్బందులకు గురి చేయటం సరైన పద్ధతి కాదని అన్నారు. డిఆర్ఓ వంశీకృష్ణ డబ్బులు ఇచ్చి మరి ఇద్దరు వ్యక్తులతో ఎస్టి కులానికి చెందిన శ్రీను అనే వ్యక్తిని గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరచారని ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వారిపై దాడికి ఉసిగొలిపిన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్టీ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. అలానే గిరిజనులపై ఎస్టిలపై దాడులు చేసిన లేదా వారిని ఇబ్బందులకు గురి చేసిన ఎస్టి సమైక్య చూస్తూ ఊరుకోదని వారు అన్నారు. తక్షణమే వంశీకృష్ణ పై చర్య తీసుకొని అతనిని సస్పెన్షన్ చేయడంతో పాటు అరెస్టు చేయాలని డీఎఫ్ఓకు వినతిపత్రాన్ని సమర్పించామని అన్నారు.

ప్రాధాన్యేతర రంగాలకు కూడా రుణాలు

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రాధాన్య రంగాలతో పాటు ప్రాధాన్యేతర రంగాలకు కూడా రుణాలు ఇచ్చేలా బ్యాంకులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేస్ కుమార్ కోరారు. బుధవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు ఇచ్చిన రుణాలు, ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో నిర్దేశించిన లక్ష్యాలపై ఈ సందర్భంగా ఆయన సమీక్షించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.14,590 కోట్ల రుణాలు మంజూరు చేయాలని వార్షిక రుణ ప్రణాళికలో లక్ష్యం పెట్టుకోగా 127.9 శాతంతో రూ.18,666 కోట్ల రుణాలను మంజూరు చేశామని ఎల్.డి.ఎం. అబ్దుల్ రహీం చెప్పారు. వీటిలో పంట రుణాలకు సంబంధించి ఖరీఫ్ కాలానికి లక్ష్యంలో 98.23 శాతం, రబీ కాలానికి సంబంధించి 189.13 శాతం రుణాలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు (102.7 శాతం మంజూరు) లక్ష్యాన్ని మించి రుణాలు ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతంలో లక్ష్యం కంటే నాలుగు రెట్లకు పైగా రుణాలను బ్యాంకులు మంజూరు చేశాయని చెప్పారు. దీనిపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాధాన్యేతర రంగాలకు కూడా విరివిగా రుణాలు ఇచ్చి అండగా నిలవాలని ఆయన కోరారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా మద్దతుగా నిలవాలని బ్యాంకర్లకు చెప్పారు. మత్స్య, పశుసంవర్ధక రంగాలలో పనిచేస్తున్న వారికి కూడా లక్ష్యం మేరకు కిసాన్ క్రెడిట్ కార్డులు (కె.సి.సి) మంజూరు చేయాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. ఈ విషయాలపై వారికి అవగాహన కలిగేలా ప్రతి నెలా మొదటి, మూడో గురువారం మండల స్థాయిలో బ్యాంకులు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు మాదిరిగానే రైతులకు మరింత మేలు జరిగేలా వారితో ఎఫ్‌పీజీలు ఏర్పాటు చేసి ప్రాధాన్యతను బట్టి సీసీఆర్‌సీలు ఇవ్వాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కేవలం వ్యవసాయంపై ఆధారపడకుండా సంవత్సరం పొడవునా వారికి ఆదాయం వచ్చే రంగాలలోనూ రాణించేల అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని బ్యాంకర్లను కలెక్టర్ కోరారు. మైనార్టీ వర్గాలు కూడా ఆర్థికంగా నిలదొక్కుకునేలా వారి అవసరాలకు తగినట్లుగా రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు ఆయన. చెప్పారు. ఈ దిశగా సమగ్ర సర్వే చేసి బ్యాంకులకు ఆ వివరాలను తెలపాలని మైనార్టీ సంక్షేమ శాఖను కలెక్టర్ ఆదేశించారు. స్వయం ఉపాధి కోసం రూడ్ సెట్ ద్వారా శిక్షణ పొందిన వారికి కూడా. బ్యాంక్ లింకేజి ద్వారా రుణాలు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని పరిస్థితులకు తగినట్లుగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ప్రతి ఒక్కరికీ ఆర్థిక అక్షరాస్యత తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ఈ దిశగా సచివాలయ స్థాయిలో ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ. మరియు మెప్మా పి.డి. రవి కుమార్, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బేబీరాణి, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికా గోపీచంద్, జిల్లా పరిశ్రమల సంస్థ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, మైనార్టీ సంక్షేమ అధికారు అర్చన, చేనేత మరియు జౌళీ సంక్షేమ శాఖ సహాయ సచాలకులు ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల బండ గ్రామం వద్ద గల వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని జేపీ వారి ఫిర్యాదుతో ముండ్లమూరు పోలీసులు సోమవారం ఉదయం వాగుల వైపు వెళ్ళగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని ముండ్లమూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇసుక ట్రాక్టర్‌కు సంబంధించిన కేసును తహసీల్దార్‌కు అప్ప చెబుతామని పోలీసులు తెలిపారు.

జగనన్న సురక్ష ప్రజలకు సువర్ణ అవకాశం

విశాలాంధ్ర-కనిగిరి : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఒక సువర్ణవకాశం లభించిందని జెడ్పీటీసి కస్తూరి రెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి మండలం తుమ్మగుంట గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు 99శాతం ప్రజలకు చేరువయ్యాయి అన్నారు. అనంతరం తాహసిల్దార్ పుల్లారావు స్థానిక ప్రజా ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు.

దర్శి రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి పరామర్శ

విశాలాంధ్ర-ఒంగోలు : దర్శి సమీపంలోని ఎన్ఎస్‌పి కెనాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య చికిత్స పొందుతున్న ముగ్గురు షేక్ యసదన్, మూళ్ళ షబ్బీర్ మరియు షేక్ సలీమున్నీసా లను ఎపిఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు,జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ పరామర్శించారు. ఎండీ వారి ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, ప్రమాదం జరిగిన తీరును క్షతగాత్రులను అడిగి తెలుసు కున్నారు. ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని, వారికీ ధైర్యం నింపి, వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాక్షిం చారు. ఆసుపత్రిలోని డాక్టర్లు, యాజమాన్యంతో మాట్లాడి క్షత గాత్రులకు ట్రీట్మెంట్ మంచిగా అందించాలని సూచించారు. ఆర్టీసిఎండీ, జిల్లా ఎస్పీ వెంట డిఎస్‌బి డిఎస్‌పి బి.మరియాదాసు, ఒంగోలు సబ్ డివిజన్ డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, కిమ్స్ హాస్పిటల్ ఎండీ అంకిరెడ్డి, ఒంగోలు తాలూకా సిఐ రాంబాబు, ఆర్టీసీ అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో జనరంజక పాలన

ఎమ్మెల్యే బుర్ర మదుసూదన్‌యాదవ్

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయముగా రాష్ట్రంలో జన రంజక పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సాగిస్తున్నారని కనిగిరి శాసనసభ్యులు టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీ జంగాలపల్లి పోతవరం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం సర్పంచ్ దారపనేని కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు బుర్ర మనసులు యాదవ్ ఇంటింటికి తిరుగుతూ లబ్ధి వివరాలతో కూడిన బుక్లెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, చిలంకూరు, ఇనిమేర్ల సర్పంచులు మనినేని శ్రీనివాసులు, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, నుచ్చుపొద ఉపసర్పంచి గోళ్ళ వెంకటేశ్వర్లు, చేనికిల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భద్రత విధుల్లో నిరంతరం అప్రమత్తం

జిల్లా ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర - ఒంగోలు : డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇంటలిజెన్స్, ఏ.పి., విజయవాడ వారి ఆదేశాల మేరకు స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్, ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మూడు రోజుల "ప్రాక్సిమేట్ సెక్యూరిటీ" గురించి 13 జిల్లాలకు చెందిన 63 మంది మహిళా కానిస్టేబుళ్లకు ఒంగోలులోని పోలీస్ ట్రైనింగ్ కళాశాల నందు ఈనెల నుండి 12 వరకు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగుంపు కార్యక్రమంకు ప్రకాశం జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న మెలకులను మర్చిపోకుండా సీఎం బందోబస్త్, కాన్వాయ్, వివిఐపి, వీఐపీ ప్రోగ్రామ్స్ మరియు ఇతర భద్రత విధులల్లో అప్రమత్తంగా ఉండి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని, ఆయా కార్యక్రమాల భద్రతా విధులు నిర్వహించేటప్పుడు వారి రోల్స్ అండ్ రెస్పాన్సిబిలిటీ గురించి వివరంగా తెలుసుకోవాలని, ఎవరికి ఏ విధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా నిర్వహించాలని, వివిధ కార్యక్రమాల్లో స్త్రీ సమూహాల నుండి ముఖ్యమంత్రికి ఎటువంటి అసౌకర్యం మరియు హాని కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతాయుతంగా చూసుకోవాలని, భద్రత విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా, ఏదైనా తప్పిదం జరిగితే పోలీస్ శాఖకు ప్రతిష్టకు భంగం వాటిల్లు తుందని కావున వారికీ కేటాయించిన విధును నిరంతర అప్రమత్తతో ఉంటూ సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

విధి నిర్వహణలో అహర్నిశలు కష్టపడుతూ భాధ్యతయుత మైన విధులు నిర్వహిస్తున్న వారు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, మంచి ఆహార అలవాట్లను అలవర్చుకోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య చికిత్స చేయించు కోవాలని, ఒత్తిడిని అధిగమించుటకు, మానసిక ప్రశాంతత కోసం యోగా వంటివి చేయడం అలవాటు చేసుకోవాలని, కుటుంబంలో ఎలాంటి సమస్యలు టెన్షన్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్య క్రమానికి డి.ఆశీర్వాదం, డిప్యూటీ డైరెక్టర్, స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్, మోహన్ రావు, సెక్యూరిటీ ఆఫీసర్ డిబిఎస్ డిఎస్‌పి బి.మరియాదాసు, తదితర సిబ్బంది హాజరైనారు.

జగనన్న సురక్ష వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-మార్కాపురం : గ్రామాలలో వివిధ రెవెన్యూపరమైన సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మండల తహశీల్దార్ ఎస్ శ్రీనివాస్‌రెడ్డి ప్రజలను కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమము బుదవారం రాయవరం-2 సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్ష పథకానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. సచివాలయాల ద్వారా దేశంలో ఎక్కడ లేని విధంగా 526 వివిధ ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని అన్నారు. యంపిపి పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి మాట్లాడుతు పరిపాలన వ్యవస్థను ప్రజా ముంగిటకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవెండ్ల లక్ష్మమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ నారాయణ రెడ్డి, ఈవోఆర్‌డి యమ్. రామ్మోహన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి బత్తుల అమర్నాథ్‌రెడ్డి సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగించుకోవాలి

గంగసాని, యాదాల

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ను అర్హులందరూ సద్వినియోగించుకోవాలని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ యువజన మండల అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ లు బుధవారం బుధవారం పట్టణంలోని మూడో సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష పథకము ను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు జగనన్న సురక్ష పథకమును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు, షేక్ చాంద్ భాషా, సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్ భాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, నాలుగవ ఎంపీటీసీ షేక్ అబ్దుల్, వార్డ్ మెంబర్లు షేక్ జిలాని, జొన్నలగడ్డ గోవిందయ్య, సలాం కాజా మొహిద్దీన్, జాజం రమణయ్య, ఈఓఆర్డి వి.బ్రహ్మానంద రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిష్కరిస్తోంది

- ఇప్పటికే 58 వేల మంది ఉపాధ్యాయులను పారదర్శకంగా బదిలీ
- 98 డీఎస్సీ అర్హులకు ఉద్యోగాలు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా పరిష్కరిస్తున్నట్లు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి అన్నారు. కడప నుండి అమరావతి వెళుతూ మార్గమధ్యంలో ముండ్లమూరు సమీపంలో గల శ్రీ సాయి లక్ష్మి అల్పాహార హోటల్ వద్ద విశ్రాంతి తీసుకున్నాడు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం విశాలాంధ్ర విలేఖరి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని పలకరించగా, ఎమ్మెల్సీ స్పందిస్తూ ప్రభుత్వం ఇప్పటికే 58 వేల ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా నిర్వహించిందని తెలిపారు. 98 డీఎస్సీ లో పాసైన అర్హులైన వారందరికీ ఉద్యోగాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతు ందన్నారు. రాబోయే రోజుల్లో ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. డిఏ, పిఎఫ్. రుణాలు అన్ని కూడా త్వరలో క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు త్వరలో మెగా డీఎస్సీ ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. 2 వేల ప్రొఫెసర్ పోస్టులు కూడా భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. గ్రూప్ (1), గ్రూప్ (2) ఉద్యోగాలు ఇప్పటికే కొన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఖాళీగా ఉన్న పోస్టులు గుర్తించి అన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు.

ఏఐఎస్ఎఫ్ నాయకుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కనిగిరి : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ 18వ జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక దర్శిచెంచయ్య భవన్‌లో జరిగాయి. ఏఐఎస్ఎఫ్ పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. పట్టణ అధ్యక్షులు ఇఫారజ్ మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకునిగా ఉద్యమానికి తోడునీడుగా ఉంటూ కనిగిరిలో ఏఐఎస్ఎఫ్‌ని ముందుకు తీసుకుపోతున్న పవన్ కళ్యాణ్ మరి మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జీపి రామారావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల బాలురెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు వి మీరావలి, ఏసన్న, సురేషు, చైతన్య, భాష, హర్ష, జుబీర్ ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపు మాటలు నమ్మవద్దు

విశాలాంధ్ర-వెలిగండ్ల : చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాయకులకు మాత్రమే ఏ పని కావాలన్నా చేసేవారని ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని ప్రజల వద్దకే పాలన జగనన్న ఇచ్చిన మాట కోసం నాయకుల ను పక్కన పెట్టి ప్రజలకే అధికారాలు అప్ప చెప్పారని ఏ పథకము ప్రారంభించిన సరాసరి ప్రజల వద్దకు చేరుతుందని అన్నారు పాదయాత్రలో ఏదైతే అదే చేస్తున్నారని ఇటువంటి పరిపాలన ఏ ముఖ్యమంత్రి అందించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిలకల నాగార్జున్ రెడ్డి, మాజీ జడ్పీటిసి రామన తిరుపతిరెడ్డి, మెడికల్ కౌన్సిల్ నెంబర్ పెరుగు మురళీకృష్ణ, నాగూర్ యాదవ్, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ కుప్పన బోయిన పద్మావతి, ఎంపీటీసీ గిద్దా తిరుపతమ్మ, బీసీ సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, రంగనపల్లి సర్పంచ్ బొబ్బ తిరుపతమ్మ, బొబ్బ రమణారెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు పాణ్యం మురళి, హుస్సేన్ పురం ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, గిద్ద బ్రహ్మయ్య, కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, కుప్పన బోయిన వెంకటరామయ్య, ఆదిరెడ్డి, తాతపూడి నాని, తదితర నాయకులు సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆశాకిరణం జగనన్న సురక్ష

విశాలాంధ్ర-బంటుమిల్లి : నిరుపేదల సంక్షేమానికి జగనన్న సురక్ష కార్యక్రమం ఆశాకిరణంగా పనిచేస్తుందని బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని బంటుమిల్లి 1, మణిమేశ్వరం సచివాలయాల్లో తహశీల్దార్ ఎం సత్యనారాయణ, ఎంపిడిఓ స్వర్ణభారతి ఆధ్వర్యంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యతిధులుగా పాల్గొని మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం నిరుపేదల జీవితాలకు వరంగా మారిందని అన్నారు. 11 రకాల ప్రభుత్వ కార్యక్రమలు పేదల ఇంటి ముంగిటకు వచ్చి సంక్షేమ ఫలాలను అందజేస్తున్నాయన్నారు. బంటుమిల్లి 1 సచివాలయంలో గ్రామ సర్పంచి వెంట్రప్రగడ కృష్ణవేణి చేతుల మీదుగా అర్హులైన 298 మందికి ,మణిమేశ్వరం గ్రామ సచివాలయంలో మాజీ సర్పంచి దింటకుర్తి మధుసూధనరావు చేతుల మీదుగా అర్హులైన 222 మందికి వివిధ ప్రభుత్వ దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓపిఆర్డీ దాసరి శ్రీనివాసరావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మలిశెట్టి రాజబాబు, స్థునం మహేష్, స్థునం సతీష్, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మువ్వ మండల అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలలో భాగంగా బుధవారం రూ.10 వేల విలువగల పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీబాక్సు పెన్సిళ్లు విద్యార్థులకుపంపిణీ చేశారు. డి ఎం ఆఫ్ కూచిపూడి, ఎన్ ఎం ఆఫ్ కూచిపూడి మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలలలోని విద్యార్థినీ విద్యార్థులకు, పెదపూడి ఎంపీయూపీ పాఠశాలలోని దళిత విద్యార్థులకు ఈ పంపిణీలు నిర్వహించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-ఘంటసాల: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఘంటసాల ఎఎంసి ఛైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలోని పాపవినాశనం, గోగినేనిపాలెం గ్రామాలకు చెందిన ప్రజలకు ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, సీసీఆర్సీ కార్డులు, ఆధార్ తో ఫోన్ నెంబర్ అనుసంధానం, తదితర 348 సర్టిఫికెట్లను ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతులు మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, పాపవినాశనం, తెలుగురావుపాలెం సర్పంచ్లు కుంపటి అనిత, రాచూరి ప్రసాద్ బాబు, ఘంటసాల మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, గోగినేనిపాలెం ఉప సర్పంచ్ గణపనేని వెంకటేశ్వర రావు, వైసీపీ మండల బీసీ కన్వీనర్ డొక్కు అర్జున రావు, ఘంటసాల ఎఎంసి మాజీ డైరెక్టర్ కుంపటి శరత్ బాబు, తహసీల్దార్ బి.రామా నాయక్, ఈఓపిఆర్డీ గుత్తికొండ కిషోర్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, రెవెన్యూ, మండల, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

మండుతున్న కూరగాయల ధరలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుతం భారీ వర్షాలతో కూరగాయల ధరలు మండుతున్నాయి. సామాన్యులు కొనలేని పరిస్థితి నెలకొంది.వర్షాలు భారీగా కురవడంతో కూరల మొదళ్ళు, కాయలు నీటిలో మునిగి పోయి కుళ్ళిపోవడంతో ధరలు పెరిగా యని వ్యాపారస్తులు అంటున్నారు. ఇటు కూరగా యల, ఆకుకూరలు ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. మార్కెట్‌కి రూ.100 తీసుకువెళ్ళితే మూడు రకాల కూరలు అర కేజీ మించి చేతికి రావడం లేదని వాపోతున్నారు. ముళ్ళపూడి, కూడేరు, ఐనపూరు చోరగుడి గ్రామాల్లో పండించిన కూరలు కూచిపూడి, ఉయ్యూరు మార్కెట్లుకి వస్తున్నారు. అక్కడ రైతులు దగ్గర తక్కువ ధరకుకొని వినియోగదారులకు ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు. మండలంలో సుమారు 300 ఎకరాల్లో కూరగాయల సాగు జరుగుతోంది. మండలానికి కూచిపూడి ఉయ్యూరులో రైతు బజారులు ఉన్నాయి.

'జగనన్న సురక్ష' ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామంలో బుధవారం ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసరెడ్డి, చెన్నారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎంపీపీ, ఎంపీటీసీలు ఉచితంగా ధృవీకరణ పత్రాలు అందజేశారు. జులై నెలలో అర్హులైన ప్రజలు ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకుంటే వారికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలను ఉద్దేశంతో సీఎం జగన్ జగనన్న సురక్ష కార్య క్రమాన్ని చేపట్టారని ఎంపీపీ అమూల్య అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసయ్య, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి రైతు 'ఈ-పంట' నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొమరోలు : ఖరీఫ్ -2023 గాను ఈ-పంట నమోదు ప్రక్రియ మొదలైందని ఈఓ రాజశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొమరోలు మండలంలో ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారని, పంట వేసిన ప్రతి రైతు పొలంలో ఉండి ఫోటో తీయించుకొని పంట నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట నమోదు కావాల్సిన, సవరణలు ఉన్నా, పంట నమోదు మొదలైన 20 రోజులకీ ఒకసారి జాబితాను రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శిస్తారు. పంట వేసిన ప్రతీ రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేయడమైనది. బుధవారం రాజుపాలెం, సూరవారిపల్లి, రెడ్డిచెర్ల, అల్లినగరం గ్రామాల్లో పంట నమోదు ప్రక్రియను గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువగా సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలను గ్రామాలలో నే అందిస్తున్నారని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని ఈదర, పసుపుగల్లుగ్రామాలలో బుధవారం ఆయా గ్రామాల సర్పంచులు వరగాని బాల సుందర రావు, వంగల పద్మావతి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం అని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా పెద్ద ఎత్తున ప్రతి ఇంటింటికి వెళ్లి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. తహసీల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజల సమస్యలను ఇంటి వద్ద పరిష్కరించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష పథకాన్ని ఏర్పాటు చేసిం దన్నారు. ఈ కార్యక్రమంలోఈవోపిఆర్‌డి ఇడకంటి రాజ శేఖర్‌రెడ్డి, ఈదర ఎంపీటీసీ నాగమల్లి అంకమ్మరావు, పంచాయతీ కార్యదర్శులు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రజలకు లాభం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు లాభం చేకూరుతుందని తాసిల్దార్ వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలో సురక్ష కార్యక్రమం నిర్వహించారు.. గ్రామంలో గల సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగ గ్రామ సభను ఏర్పాటు చేశారు. తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ఇటీవల కాలంలో ఇంటింటికి తిరిగి వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలను పొందుపరిచి, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేయడం ప్రజల చెంతకే ప్రభుత్వ పనులు జరిగే విధంగా ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న దోర్నాలసర్పంచి గుండారెడ్డి వెంగల్ రెడ్డి, వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్,, ఏవో టిఎల్ ప్రసునదేవి, వీఆర్వో రామయ్య, చిన్న దోర్నాల ఎంపిటిసి, వెంకట్ రెడ్డి,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ ప్రకాశం జిల్లా కనిగిరి నియోజక వర్గం యువగలం పాదయాత్రగా వస్తున్నందున నాయకులు కార్యకర్తలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వెలిగండ్ల మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి కోరారు. పార్టీ కార్యాలయంలో తెలుగు యువత కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తాండవం ఆడతుందని కేవలం వేసుకో దాచుకో చందంగా రాష్ట్ర పరిస్థితి తయారయిందని యువత ఉద్యోగ ఉపాధ్యాయ లేక పక్క రాష్ట్రాలకు విదేశాలకు వలస పోవాల్సి వస్తుందని అన్నారు.

లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

విశాలాంధ్ర-పొన్నలూరు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం కెఅగ్రహారం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజులు పాటు దరఖాస్తు చేసిన సర్వీసులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను బుధవారం మండల అధికారులు గ్రామస్తులు కు పంపిణీ చేశారు మరీ కొందరు మండల అధికారులు ఏర్పాటు చేసిన క్యాంపుల్లో నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ కొండ బత్తిన మాధవ రావు మాట్లాడుతూ గ్రామ వాలంటరీలు ఇటీవల కాలంలో ఇంటింటికి తిరిగి వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఇతర ప్రభుత్వ పథకాలను సంబంధించిన అంశాలను పొందపరిచి జగనన్న సురక్షిత కార్యక్రమం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ద్రోపత్రాలు పంపిణీ చేయడం ప్రజల చెంతకు ప్రభుత్వ పనులు జరిగే విధంగా ఉన్నాయని వారు అన్నారు. ఈ సందర్భంగా పలు రకాలైన ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి జెవిసి మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కె అగ్రహారం గ్రామ సర్పంచి షేక్ చిన్న మస్తాన్, కొత్తపాలెం సర్పంచి వెంకటేశ్వర్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

విశాలాంధ్ర - పీసీపల్లి : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం గుంటుపల్లి లక్ష్మక్క పల్లి సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజులపాటు దరఖాస్తు చేసిన సర్వీసులకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను బుధవారం మండల అధికారులు గ్రామస్తులకు పంపిణీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయా సచివాలయంలో పరిధిలోని గ్రామా లలో దరఖాస్తు చేసుకున్న 11 రకాల ధ్రువీకరణ పత్రాలను మండల అధికారులు అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ జెఫన్య సచివాలయాలు కన్వీనర్ సుదర్శన్ మండల కన్వీనర్ బోర్రా రెడ్డి మండల అధికారులు గృహసారదలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'రీసర్వే'కి రైతులు సహకరించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం పెదపూడి సచివాలయంలో ప్రారంభమైన జగనన్న భూహక్కు... భూ రక్ష ద్వారా నిర్వహించే ది సర్వే కార్యక్రమానికి రైతులు తమ భూముల సరిహద్దులు చూపించి సహకరించాలని రిసర్వే శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు రైతులను కోరారు. మొవ్వ మండలం పెదపూడి సచివాలయంలో బుధవారం నిర్వహించిన ఈ సమావేశ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాతా రజిని అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శివరామ ప్రసాద్, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, రీ సర్వే కే శ్రీనివాసరావు, మండల సర్వేయర్ ఏ కిషోర్, పెదపూడి సచివాలయ సర్వేయర్ అబ్దుల్ అలీ, వీఆర్వో జె కోటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇంతకు మునుపుగా డ్రోన్ కెమెరాద్వారా సర్వే నిర్వహించిందని, ప్రస్తుతం సచివాలయసర్వేయర్లు వీఆర్వో భూములు వద్దకు వచ్చినప్పుడు సంబంధిత రైతులు తమ పొలాల పేపర్లతో సరిహద్దులు చూపించి తమ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యునికి అరుదైన గౌరవం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : 2023 సంవత్సరానికి యు.కె లోని ఆక్స్ ఫర్డ్ లో నిర్వహించిన 106వ ఆక్స్ ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్‌లో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపనాధ్యక్షులు డాక్టర్ గుళ్ళపల్లి ఎస్ రావు పాల్గొన్నారు. డాక్టర్ రాబర్ట్ డోయ్నె మొట్టమొదటి అధ్యయన నేత్రవిభాగమయిన ఆక్స్ ఫర్డ్ ఐ హాస్పిటల్ స్థాపకులు, ఆయన మరణానతరం 1917 సంవత్సరం నుంచి ఆయన గుర్తుగా యు.కె లోని ఆక్స్ ఫర్డ్ లో సెమినార్ నిర్వహిస్తు న్నారు. 106 సంవత్సరాల చరిత్రలో ఈ సదస్సులోభారతీయ ఆప్తల్మాలజిస్ట్ డాక్టర్ గుళ్ళపల్లి ఎస్ రావు మొదటిసారిగా ఉపన్యాసించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం ఈ సదస్సుకు హైలైట్ అని డా.టిమోటి డాబ్స్ 106వ ఆక్స్ ఫర్డ్ ఆప్తాల్మాజికల్ కాంగ్రెస్ మాస్టర్ కొనియాడారు. ప్రపంచంలో అత్యధిక కార్నియా అంధత్వ భారం భారతదేశ లోనే ఉన్నదనీ, కార్నియా అంధత్వ నిర్మూలనకు కార్నియా మార్పిడి ఒక్కటే సరియైన చికిత్స. డా. రావు తన ప్రసంగం లో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నందు కార్నియా విభాగం ను ఎంత సమర్థవంతంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నది వివరించారు. తమ హైదరాబా ప్రాంగణం లో అత్యధిక సంఖ్యలో కార్నియా మార్పిడులు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : మండలంలోని ముచ్చనపల్లి గ్రామ పరిధిలోని పయనీర్ కంపెనీ మొక్కజొన్న పీ3396 రకం విత్తనాలపై రైతుల పిర్యాదుపై వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయాధికారులు బుధవారం ఫిర్యాదు చేసిన రైతుల పొలాను తనీకి చేశారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన విధానం, వేసిన ఎరువులు, పురుగుమందులను వివరించారు. గింజలు లేకుండా కండేలు రావటానికి గల కారణాలపై అధ్యయనం చేశారు.

పవన్‌పై మండిపడ్డ వలంటీర్లు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యాలకు నిరసనగా వలంటీర్ల ఆధ్వర్యంలో రెడ్డిగూడెం ప్రదాన కూడలి నందు బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సచివాలయం నుంచి రెడ్డిగూడెం ప్రదాన కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యాలను ఉప సంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పాల్, రెడ్డిగూడెం ఎస్సై శ్రీనులకు వినతి పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని వలంటీర్లు పాల్గొన్నారు.

విచారణ నివేదికలను కమిషనర్‌కు అందజేస్తాం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జరిగిన నాయుడుపాలెం ఏ.ఎన్.ఎం దేవికా బాయి, నాగార్జున గౌడ్ మధ్య జరిగిన వివాదంలో నివేదికను వైద్యఆరోగ్య శాఖ కమీషనర్‌కు అందజేస్తామని విచారణా ధికారినిలు డిప్యూటీ సివిల్ సర్జన్‌లు డాక్టర్ చిత్ర, నిర్మల, ఒంగోలు డిప్యూటీ డిఎం హెచ్ఓ మాధవీలతలు విచారణ చేపట్టామని తెలిపారు. పుల్లలచెరువు ఆరోగ్యకేంద్రంలో అధికారినిలు విచారణ బుధవారం జరిపారు. ఈ వివాదానికి సంబంధించి ఆరోగ్య సిబ్బందిని విచారించారు. జరిగిన సంఘటన గురించి వారితో రాతపూర్వకంగా స్టేట్మెంట్ తీసు కున్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ వైద్య.ఆరోగ్యశాఖ కమీషనర్ ఆదేశాలతో విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు. ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారికి ఏయన్‌యంల మధ్య ఇటీవల జరిగిన సంఘటన విచారించామని వాటిని కమిషనర్‌కు అందజేస్తామని తెలిపారు. అనంతరం డాక్టర్లు,సిబ్బంది కలసి విధులు నిర్వర్తించాలని, ఎలాంటి గొడవలు పెట్టుకోవద్దని, విధుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం పనికి రాదని, అందరూ కలిసి పనిచేస్తేనే వెనుక బడిన ప్రాంతమైన మండలంలో ప్రజలకు ఆరోగ్య సేవాలందించాలని సిబ్బందికి కౌన్సిలింగ్ ఇచ్చి వైద్యశాలలో ఎటువంటి అపోహాలకు గొడవలకు చేసిన వారిపై శాఖా పరమైన చర్యలు చేపడతామని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారులు నాగార్జున గౌడ్, లక్ష్మీ నరసింహ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

భగ్గుమంటున్న నిత్యావసరాల ధరలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటు న్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అన్నారు. ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య నగర కమిటీల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని కోరుతూ బుధవారం చిట్టినగర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ కల్పిస్తానని, మద్యపానం పూర్తిగా నిషేధిస్తానని, మాట తప్పను మడమ తిప్పను అంటూ ఎన్నికలలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చాడని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు వేధింపులు పెరిగాయన్నారు. మద్యం ఏరులై పారుతుందన్నారు. నిత్యవసర సరుకులు అన్ని పెరిగి మహిళలకు ఇబ్బందిగా మారిన ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. మహిళా యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో ప్రజలు బాగా స్వాములు కావాలన్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని, రైతుల ఆర్తనాధాలను ఆవేదనను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని, సన్న బియ్యం ఇస్తానని, మాట తప్పారన్నారు. డిపో ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులు అందచేయాలని కోరారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గాయకులు ఎస్‌కె నజీర్ టమాటా, ఉల్లి ధరల భారాలపై అభ్యుదయ గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్పొరేటర్ డివి రమణబాబు, యువజన నాయకులు గుంజా క్రాంతి, పి ప్రవీణ్ కుమార్, సింగంశెట్టి మోహన్, ఏ రామకృష్ణ, సిహెచ్ శ్రీధర్, కే కిరణ్, బాయన రాము, మహిళా సమాఖ్య నాయకులు దుర్గాసి రమణమ్మ, డి పుష్పవతి, చింతాడ పార్వతి, ఆర్ అన సూయ, పడాల తవుడమ్మ, బంక ఝాన్సీ లక్ష్మి, రాజ్యలక్ష్మి, స్థానిక నాయ కులు కరోతి వెంకటేశ్వరరావు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : గుడివాడుచల్లపల్లికే కొత్తపాలెం ఆర్ అండ్ బి రోడ్ లో మొవ్వ మండలంలో శిథిలమైన రహదారి ప్రాంతంలో మరమ్మతు పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ చొరవతో మంజూరైన రూ. 20 లక్షల నిధులతో ఆర్‌అండ్‌బి శాఖ ఈ మరమ్మతులను చేపట్టింది. దేనితో ప్రక్కల ద్వారా గోతులు వద్ద పికింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి పూజ చేసి ప్రారంభించిన ఈ పనులలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, కూచిపూడి పిఏసిఎస్ అధ్యక్షురాలు కైలశ్రీవల్లి, సర్పంచులు తాతా రజిని (పెదపూడి), వాకా బాలకృష్ణ (యద్దనపూడి), కొండవీటి అపరబాలేశ్వరరావు (కూచిపూడి సర్పంచ్ భర్త), లతోపాటు ఆ పార్టీ శ్రేణులు కైలా రమేష్, తాతా రాంబాబు, గొరుముచ్చు రాజేష్, అయ్యంకి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గుజ్జుల ఎలమందరెడ్డి శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పామూరు : శ్రమజీవుల సాధన కోసం పోరాటమే ఊపిరిగా అలుపెరగని వీరోచిత పోరాటాలు చేసిన ఆదర్శ కమ్యూనిస్టు, త్యాగధనుడు స్వాతంత్ర సమరయోధులు, సిపిఐ పూర్వ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ గుజ్జుల ఎలమందరెడ్డి శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి భవన్ లో సిపిఐ మండల సమితి సమావేశం షేక్ సత్తార్ అధ్యక్షతన జరిగినది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మౌలాలి మాట్లాడుతూ ఎలమంద రెడ్డి విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమంలో ఆకర్షితులై భూమి కోసం, భుక్తి కోసం సకల జనుల శ్రామిక జన సమరంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కనిగిరి శాసనసభ్యులుగా, మార్కా పురం ఎంపీగాను, పార్లమెంట్‌లో ప్రజల వాణి బలంగా వినిపించి ప్రజాక్షేత్రంలో చట్టసభలలోను ప్రజల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఎలమంద రెడ్డి అని అన్నారు. జమీందారీ వ్యతిరేక విధానం, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో విశాఖ ఉక్కు కర్మాగారం సాధించారని అన్నారు. సమస్యలే ఊపిరిగా భావించి అలుపెరగని పోరాటయోధుడు గుజ్జుల ఎలమందారెడ్డి శత జయంతి ఉత్సవాల భాగంగా ప్రారంభ సభ ఒంగోలులో ఆగస్టు 13వ తేదీ జరుగు తుందని, కావున పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు విద్యా ర్థులు, యువకులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ప్రభాకర్, సహాయ కార్యదర్శులు పాలపర్తి మస్తాన్ రావు, అర్. సూరిబాబు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, అబ్బిశెట్టి, మోహన్‌రావు, నరసింహారావు, ఇర్రి వెంకట రెడ్డి, ప్రసాదు, మాల కొండయ్య, నాయిబా, మహేష్ రమణయ్య, ఆదిలక్ష్మి, మరియమ్మ పాల్గొన్నారు.

దివ్యాంగుడు సుధాకర్ జీవనోపాధికి సూర్య శ్రీ ట్రస్ట్ రూ.80వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్టు సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా ఆధ్వర్యంలో దివ్యాంగుడు సవరం తిరుమల సుధాకర్‌కు జీవనోపాధికి లాప్ టాప్ మరియు ప్రింటర్ కొనుగోలుకు 80వేలు ఆర్థికసాయాన్ని సూర్యశ్రీ ట్రస్ట్ కార్యాలయం నందు ఏ ఎస్ పి. ఎం. ఎస్. ఎస్.ఆశోక్ బాబు చేతుల మీదుగా అందజేయ మైనది. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివిన సుధాకర్ బస్సు యాక్సిడెంట్లో కుడి కాలిపోయింది. ఆయన కుటుంబ పోషణ జరక్క ఆర్థిక ఇబ్బందుల్లో జీవనోపాధికి ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషను సంప్రదించగా ప్రవాస భారతీయులు మహేష్ తుమ్మల ఆర్థిక సహకారంతో 80 వేల రూపాయలు అందించి మానవత్వం చాటారని దీని ద్వారా లాప్ టాప్ ప్రింటర్ కొనుగోలు చేసి సుధాకర్ తన కాళ్ళ మీద నిలబడి జీవనోపాధి పొందాలని కోరారు. షేక్ సర్దార్ బాషా మాట్లాడుతూ నిజమైన పేదలు జీవనోపాధి పొందుటకు అవసరమైన ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్పర్సన్ షేక్ షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లలో రూ.50కే టమాటాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వినియోగదారులపై బారం పడకూడదనే ఆలోచనతో రైతు బజార్లలో సబ్సిడీపై టమాటాల విక్రయాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. విజయవాడలోని కృష్ణలంక రైతు బజార్‌లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో రూ. 50కే సబ్సిడీపై టమాటాలను వినియోగదారులకు అందించే పంపిణీ కార్య క్రమాన్ని బుధవారం మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన విలేఖర్లుతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బహిరంగ మార్కెట్లలో టమాటా ధరలు అధికంగా ఉండడంతో రాష్ట్రంలో రూ. 50కే సబ్సిడీపై టమాటాను రైతుబజార్లలో విక్రయిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా టమాటాల ఉత్పత్తి తగ్గడంతో బహిరంగ మార్కెట్లలో ధరలు పెరగడాన్ని దృష్టిలో పెట్టుకుని 600 టన్నులకుపైగా టమాటాను సేకరించి రూ. 6 కోట్లు విక్రయాలు జరిపా మన్నారు. బహిరంగ మార్కెట్లలో టమాట ధరలు రూ. 98 నుండి రూ. 124 వరకు ధర పలుకుతోందన్నారు. మదనపల్లి, పనమనేరు, ప్రాంతాల రైతులు వ్యాపారస్తుల నుండి కొనుగోలు చేసి దాదాపు రూ. 3 కోట్లు సబ్సిడీ భరిస్తున్నామన్నారు.

రెండవ సచివాలయం పరిధిలో సమస్యలు పరిష్కరించాలి

- ఎంపీటీసీ ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : రెండవ ప్రాదేశిక పరిధిలో ఉన్న సమస్యలను ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తెచ్చినను పరిష్కారం కాలేదని పట్టణ రెండవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ ధ్వజమెత్తారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. వెంకటేష్ మాట్లాడుతూ తన ప్రాదేశిక పరిధిలోని సచివాలయ నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సదుపాయం లేకపోవడంతో నిర్మాణంలో ఉన్నటువంటి సచివాలయం అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందన్నారు. అనేక విద్యుత్ స్తంభాలు శిథిలా వ్యవస్థకు చేరి విరిగిపడేలా ఉన్నప్పుడికి విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు నెరవేర్చకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరిం చాలని వినతి పత్రాన్ని సమర్పించారు. స్పందించిన ఎంపీపీ గంగసాని లక్ష్మి హుసేన్ రెడ్డి సంబంధిత అధికారులతో సంప్రదించి పరిష్కారంనకు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వి.శ్రీనివాసులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు జగనన్న సురక్ష లక్ష్యం

ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు జగనన్న సురక్ష పథకం లక్ష్యమని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుసేన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల మనోని బొట్లగూడూరు, దూబగుంట్ల సచివాలయ పరిధిలలో జగనన్న సురక్ష పథకంలో ధ్రువీకరణ పత్రాలను లబ్దిదారులకు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులు ఎవరైనా తమకు సంక్షేమ పథకాలు అనకు రావడం లేదు అనడానికి వీలు లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా పేదలకు లబ్ధి చేకూర్చాలన్నదే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి. శ్రీనివాసులు జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, గట్ల విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రజలకు లాభం

విశాలాంధ్ర - తాళ్లూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు లాభం చేకూరుతుందని గ్రామ సర్పంచ్ మందా శాంసన్ ,ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి లు అన్నారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో గల సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మందా శాంసన్ అధ్యక్షతన గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి లు మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ఇటీవల కాలంలో ఇంటింటికి తిరిగి వారికి అవసరమైన సర్టిఫికెట్లు ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలను పొందుపరిచి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిజమైన లబ్దిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేయడం ప్రజల చెంతకే ప్రభుత్వ పనులు జరిగే విధంగా ఉన్నాయని వారు అన్నారు. పలు రకాలైన ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కేజెఎస్ రాజు, డిప్యూటీ తహసిల్దార్ ఇమ్మాను యేలు, ఎంపీటీసీ, గ్రామ కార్యదర్శి షహనాజ్ బేగం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మైనార్టీ నాయకులు సయ్యద్ చిన్న ఇమామ్ ఖాసిం మృతి

విశాలాంధ్ర - తాళ్లూరు: మండలంలోని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ మైనార్టీ నాయకులు సయ్యద్ చిన్న ఇమామ్ ఖాసిం (బాలాజీ)(82) మంగళవారం రాత్రి కన్నుమూశారు. తూర్పు గంగవరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, నేటి వైసిపి నాయకునిగా సయ్యద్ చిన్న ఇమామ ఖాసిం, బాలాజీ పేరుతో మైనార్టీ వర్గానికి నాయకునిగా ఉన్నారు. ఇటీవల అనారోగ్య కారణంతో మంగళవారం రాత్రి తుది శ్వాస విడిచారు. బుధవారం బాలాజీ భౌతిక కాయాన్ని పలువురు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి ప్రజాప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఆదం షరీఫ్ (బుజ్జ), ప్రకాశం జిల్లా వైసీపీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ లతీఫ్ పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న సురక్ష

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యాలూరివారిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ భారతి నారాయణరెడ్డి మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతనంగా ప్రవేశ్య పెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క పథకం ప్రజలకు చేరువయ్యేలా అధికారులు కృషి చేయ డమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనం వెంకటరెడ్డి ఎంపీడీవో ఈశ్వరమ్మ రేగుల చిలక సర్పంచి బత్తుల కృష్ణవేణి చిన్నపు నాయన పల్లి సర్పంచ్ వెంకటసుబ్బయ్య సింగిల్ విండో పెరుగు సుబ్బరామయ్య పాల్గొన్నారు.